క్లుప్తంగా

మాజీ రిజిస్ట్రార్ యాదగిరికి సీనియర్ ప్రొఫెసర్‌గా పదోన్నతి

తెయూ(డిచ్ పల్లి): తెలంగాణ యూనివర్సిటీ మాజీ రిజిస్ట్రార్, కామర్స్ ప్రొఫెసర్ ఎం. యాదగిరికి సీనియర్ ప్రొఫెసర్‌గా పదోన్నతి లభించింది. కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీం (సీఏఎస్)లో భాగంగా ఇటీవలే యాదగిరికి ఇంటర్వ్యూ నిర్వహించారు. మంగళవారం వీసీ రవీందర్ చేతుల మీదుగా యాదగిరి పదోన్నతి ఉత్తర్వులు అందుకున్నారు.

తొర్లికొండ హాస్టల్ తనిఖీ

జక్రాన్‌పల్లి: తొర్లికొండలో ఎస్సీ బాలుర వసతి గృహాన్ని అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ రాజగంగారాం మంగళవారం తనిఖీ చేశారు. హాస్టల్ రికార్డులను పరిశీలించారు. పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు సలహాలు సూచనలు అందించారు. ఆయన వెంట హాస్టల్ వార్డెన్ సురేష్, తదితరులున్నారు.

మధ్యాహ్న భోజనం..

డిచ్‌పల్లి: రాంపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఎమ్మెల్సీ వీ.గంగాధర్‌గౌడ్ మంగళవారం సందర్శించి మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు. భోజనం చేస్తున్న విద్యార్థులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. వంట గదిని పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. సర్పంచ్ పాపాయి తిరుపతి, ఎంపీటీసీ పోతర్ల సుజాత తదితరులున్నారు.

మార్కెట్ యార్డు సందర్శన

ఇందూరు(నిజామాబాద్ అర్బన్): నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డును మంగళవారం వరంగల్ మార్కెట్ యార్డు పాలకవర్గ సభ్యులు, అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా యార్డులో ఈ–నామ్ ద్వారా జరుగుతున్న అమ్మకాలు, రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలను తిరిగి పరిశీలించారు. వీరి వెంట నిజామాబాద్ మార్కెట్ అధికారులు విజయ్ కిషోర్, శంకర్‌దాస్, తదితరులున్నారు.

ఒకరి అదృశ్యం



ఖలీల్ వాడి: నగరంలోని అంబేడ్కర్ కాలనీ చెందిన ఎనుగందుల రాములు(52) అదృశ్యం అయినట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. ఈ నెల 6న ఉదయం 9:30 గంటలకు ఇంటి నుంచి వెళ్లి తిరిగిరాలేదన్నారు. రాములు కూలీ. ఇంటి నుంచి పనికి వెళ్తున్నానని చెప్పి వెళ్లి ఇప్పటి వరకు రాకపోవడంతో ఆయన గంగామణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఎవరికైనా సమాచారం తెలిస్తే 8712659839, 8462220350 నంబర్లకు తెలుపాలన్నారు.

కలెక్టర్ అభినందన

నిజామాబాద్‌నాగారం: దక్షిణ భారత ఖేలో ఇండియా ఉమెన్స్ సైక్లింగ్ ట్రాక్ పోటీల్లో సత్తా చాటిన క్రీడాకారులను కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు మంగళవారం అభినందించారు. ఈ నెల 13 నుంచి 19 వరకు హైదరాబాద్‌లో జరిగిన ఖేలో ఇండియా పోటీల్లో మహిళా విభాగంలో శిల్పా చౌహాన్ 7 పతకాలు(1 రజతం, 6 కాంస్యం) సాధించారు. అలాగే మహారాష్ట్రలో జరిగిన జాతీయ స్థాయి రోడ్ సైక్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో యశ్వంత్ కుమార్ రజత పతకం సాధించాడు. ఈ నేపథ్యంలో జిల్లా సైక్లింగ్ సంఘం ప్రధాన కార్యదర్శి విజయ్‌కాంత్‌రావును కూడా సత్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో జిల్లాకు, రాష్ట్రానికి మరింత పేరు తేవాలని ఆకాంక్షించారు.

నష్టపోయిన పంటల పరిశీలన

ధర్పల్లి: దుబ్బాక్, రేకులపల్లి గ్రామాల్లో వడగండ్ల వర్షం వల్ల దెబ్బతిన్న వరి పంటలను జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్ మంగళవారం పరిశీలించారు. పంట నష్టపోయిన రైతులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వడగండ్ల వల్ల దెబ్బతిన్న వరి పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఎంత మేరకు నష్టపోయిందని వివరాలను సేకరించిన అనంతరం ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఆయన తెలిపారు.

ఎమ్మెల్సీ కవితకు అండగా జాగృతి నేతలు

నిజామాబాద్‌నాగారం: ఈడీ విచారణ పేరుతో కేంద్ర బీజేపీ నాయకులు ఎమ్మెల్సీ కవితను వేధింపులకు గురి చేస్తున్నారని భారత్ జాగృతి నాయకులు, అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కవిత కార్యాలయానికి చేరుకొని ఆమెకు మద్దతుగా నినాదాలు చేశారు. జిల్లా జాగృతి కన్వీనర్ అవంతి మాట్లాడుతూ.. మహిళా దినోత్సవం రోజు నోటీసులు పంపించటమే కాకుండా పండగ ముందర ఆడబిడ్డలపై వేధింపులు ఏంటని ప్రశ్నించారు.

కరపత్రాల విడుదల

నిజామాబాద్ సిటీ: రోటరీక్లబ్(జేమ్స్– నిజామాబాద్), మా పల్లె చారిటబుల్ ట్రస్టు నర్సింగ్‌పల్లి సంయుక్త సహకారంతో ముద్రించిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ కరపత్రాలను మంగళవారం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు విడుదల చేశారు. మోపాల్ మండల పరిసరాల గ్రామాల ప్రజలకు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం ఈ నెల 25న ఉదయం 9.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇందూరు తిరుమల ఆలయ ప్రాంగణంలో నిర్వహించనున్నారు.

అధ్వానంగా బీటీ రోడ్లు

- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు



మోడల్ స్కూల్ వద్ద రోడ్డు దుస్థితి

జక్రాన్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): జక్రాన్‌పల్లి నుంచి నల్లగుట్ట తండాకు వెళ్లే రోడ్డు అధ్వాన్నంగా మారింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జక్రాన్‌పల్లి నుంచి నల్లగుట్ట తండాకు వెళ్లే రోడ్డులోనే మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలు ఉన్నాయి. రోడ్డు బాగా లేకపోవడంతో మోడల్, కస్తూర్బా పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మోడల్ స్కూల్‌కు విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ఆటోలోనే ప్రయాణిస్తుంటారు. కానీ రోడ్డు గుంతలమయంగా మారడంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, నల్లగుట్ట తండావాసులు, అటువైపు పంట పొలాలు ఉన్న రైతులు అనేక అవస్థలు పడాల్సి వస్తోంది.



పెద్ద పెద్ద గుంతలు పడిన నల్లగుట్ట తండా రోడ్డు



గుంతలమయంగా మారిన కలిగోట్ రోడ్డు

చాంద్‌మియాబాగ్ – చింతలూర్ రోడ్డు..

చాంద్‌మియాబాగ్ నుంచి పడకల్, కలిగోట్, చింతలూర్ గ్రామాలకు వెళ్లే రోడ్డు గుంతలమయంగా మారింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చాంద్‌మియాబాగ్ 44వ నెంబర్ జాతీయ రహదారి నుంచి చింతలూర్ వరకు 10 కిలోమీటర్ల ఆర్అండ్‌బీ రోడ్డు ఉంది. ఈ రోడ్డు ఎక్కడికక్కడ గుంతలు పడడంతో వాహనదారులు ప్రయాణించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కలిగోట్, చింతలూర్ గ్రామాల ప్రజలు వివిధ పనులు నిమిత్తం ఆర్మూర్ పట్టణ ప్రాంతానికి వెళ్లడానికి ఎక్కువగా ఈ రోడ్డు వెంటే ప్రయాణం చేస్తుంటారు. రోడ్డు బాగాలేకపోవడంతో వాహనదారులు ప్రయాణించాలంటేనే జంకుతున్నారు. ఇకనైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రోడ్డును బాగు చేయాలని ఇరు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ప్రయాణించలేకపోతున్నాం..



తనకున్న ఆటోలో ప్రతి రోజు మోడల్ స్కూల్‌కు విద్యార్థులకు తీసుకువెళ్తుంటాను. కానీ రోడ్డు బాగా లేకపోవడంతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. దీంతో విద్యార్థులు ఆటో ఎక్కాలంటే భయపడుతున్నారు. ఈ రోడ్డు వెంట ప్రయాణించడం వల్ల ఆటో తరుచూ రిపేరు చేయాల్సి వస్తోంది. కనీసం మరమ్మతులైనా చేయించాలి. –శివ, ఆటో డ్రైవర్, చాంద్‌మియాబాగ్

నిధులు మంజూరు చేయాలి



జక్రాన్‌పల్లి నుంచి నల్లగుట్ట తండా వరకు రోడ్డులో ఎన్నో గుంతలు పడి రోడ్డు అధ్వానంగా మారింది. రోడ్డు వెంట మూలమలుపులు ఎక్కువగా ఉన్నాయి. దీంతో ప్రమాదాలు జరగడానికి ఎక్కువగా ఆస్కారం ఉంది. ఈ రోడ్డు వెంట ప్రయాణం నరకాన్ని తలపిస్తోంది. రోడ్డు మరమ్మతులకు అవసరమైన నిధులు మంజూరు చేయాలి. ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి రోడ్డును బాగు చేయాలి. –లక్ష్మణ్, జక్రాన్‌పల్లి

చిరు ధాన్యాలపై అవగాహన



మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రియదర్శిని

సిరికొండ: పాకాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షంలో భాగంగా చిరు ధాన్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో సూపర్‌వైజర్ ప్రియదర్శిని మాట్లాడుతూ.. చిరు ధాన్యాలైన జొన్నలు శరీర కణజాలాలు దెబ్బతినకుండా కాపాడతాయని, క్యాన్సర్, గుండెజబ్బులు రాకుండా జొన్నలు నివారిస్తాయని తెలిపారు. సజ్జలు, రాగులు, కొర్రలు ఇతర తృణ ధాన్యాల గురించి వివరించారు. సర్పంచ్ కీరిబాయి పాల్గొన్నారు.

పోషకాహారంపై ప్రతిజ్ఞ

మోపాల్: మండల కేంద్రంలోని అంగన్‌వాడీలో పోషకాహారంపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీసీ ముత్యం, ఉపసర్పంచి రవి, అంగన్‌వాడీలు, ఏఎన్‌ఎంలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

వెల్‌నెస్ సెంటర్ తరలింపుపై హామీ



నిజామాబాద్‌నాగారం: వెల్‌నెస్ సెంటర్ తరలింపుపై తెలంగాణ ఆల్ పెన్షనర్స్– రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతుకు విన్నవించారు. ప్రస్తుతం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న సెంటర్‌ను వెంటనే మార్చేందుకు జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు హామీ ఇచ్చారు. ప్రస్తుతం మెప్మా బిల్డింగ్, ఖాళీగా ఉన్న ఇతర ప్రభుత్వ భవనాలను కూడా పరిశీలించి అన్ని వసతులతో కూడిన భవనంలోనికి మార్చేందుకు ప్రతిపాదనలు వెంటనే పంపాలని ఆదేశించారు.

ప్రభుత్వ భూములను పేదలకు పంచాలి



ధర్నా చేస్తున్న మల్కాపూర్ గ్రామస్తులు

నిజామాబాద్ సిటీ: మల్కాపూర్(ఏ) గ్రామ శివారు సర్వే నంబర్– 339లోని ప్రభుత్వ భూములను నిరుపేదలకు పంపిణీ చేయాలంటూ మంగళవారం గ్రామస్తులు ధర్నా చేశారు. ఇక్కడ 360 ఎకరాల 31 గుంటల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో గుట్ట ప్రాంతం సుమారు 150 ఎకరాలు ఉంది. మిగిలిన ప్రభుత్వ భూమిని చదును చేసి ధాత్రి టౌన్‌షిప్ పేరుతో ప్లాట్లుగా చేసి విక్రయించేందుకు ప్రభుత్వం పనులు మొదలుపెట్టింది. విషయం తెలుసుకున్న గ్రామస్తులు అక్కడికి చేరుకుని జేసీబీ యంత్రాలను అడ్డుకుని పనులు నిలిపేశారు. అనంతరం అక్కడే టెంట్ వేసుకుని ధర్నాకు కూర్చున్నారు. ప్రభుత్వ మిగులు భూమిని పేదలకు పంపిణీ చేయాలని అసైన్డ్ భూమి సాధన కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కమిటీ ఉపాధ్యక్షుడు మల్లేష్, నరేష్, శ్వేత, కవిత, తదితరులు పాల్గొన్నారు.

ఏకాగ్రతతో చదివితే మంచి ఫలితాలు



ధర్పల్లి (ఇందల్వాయి): విద్యార్థులు పరీక్షలు అంటే భయపడకుండా ప్రణాళిక ప్రకారం సమయాన్ని అనుసరించి ఏకాగ్రతతో చదివితే మంచి ఫలితాలను సాధించవచ్చని సర్పంచ్ తేలు విజయ్ అన్నారు. ఇందల్వాయి మండలం సిర్నాపల్లి ప్రభుత్వ పాఠశాలలో తెలుగు, ఉర్దూ మీడియం విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస నిపుణులు నేలుట్ల నవీన్‌తో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు పరీక్షల్లో భయం లేకుండా రాసే విధానం, ప్రతి అంశాన్ని సులువుగా అర్థం చేసుకునే పద్ధతుల గురించి వివరించారు.

కిట్స్ విద్యార్థినికి రెండు బంగారు పతకాలు



నిజామాబాద్‌అర్బన్: మాణిక్‌భండార్ కాకతీయ మహిళ ఇంజనీరింగ్ కళాశాల(కిట్స్)కు చెందిన విద్యార్థిని అనుగుదేవిక రెండు బంగారు పతకాలు సాధించినట్లు ఆ కళాశాల చైర్‌పర్సన్ సీహెచ్ విజయలక్ష్మి మంగళవారం తెలిపారు. రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ వీటిని ప్రదానం చేసినట్లు పేర్కొన్నారు. జేఎన్‌టీయూ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా 135 ఇంజనీరింగ్ కళాశాల్లో ఉత్తమ ప్రతిభ కనర్చినందుకు 2020–21 ఏడాదికి గాను ఉత్తమ విద్యార్థినిగా ఎంపికైనట్లు తెలిపారు. అనుగుదేవిక ప్రతి సెమిస్టర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించి తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలవడం అభినందనీయమని చైర్‌పర్సన్ విజయలక్ష్మి అన్నారు. కళాశాల డైరెక్టర్ రజనీకాంత్, ప్రిన్సిపల్ సెల్వకుమార్, వైస్ ప్రిన్సిపల్ సాయిరెడ్డి పాల్గొన్నారు.

ఏకకాలంలో రూ.లక్ష మాఫీ చేయాలి



జక్రాన్‌పల్లి: రైతులకు ఒకే విడతలో రూ.లక్ష పంట రుణాలను మాఫీ చేయాలని కొలిప్యాక్ ప్రాథమిక సహకార సంఘంలో పాలకవర్గం సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. మంగళవారం కొలిప్యాక్‌లో పీఏసీఎస్ చైర్మన్ నాగుల శ్రీనివాస్ అధ్యక్షతన మహాజన సభను నిర్వహించారు. రుణాలను మాఫీ చేయడంతో పాటు పంట రుణాలు ఎకరానికి లక్షన్నర నుంచి మూడు లక్షలకు పెంచాలని తీర్మానించారు. అనంతరం సీఈవో దయాసాగర్‌కు తీర్మానం కాపీని అందజేశారు. సొసైటీలో తీసుకున్న రుణాలకు సకాలంలో వడ్డీ చెల్లించాలని కోరారు.

సంక్షిప్తం

చలివేంద్రం ప్రారంభం

ఖలీల్‌వాడి: నగరంలోని బస్టాండ్ వద్ద మంగళవారం చలివేంద్రంను ట్రాఫిక్ ఏసీపీ నారాయణ ప్రారంభించారు. ట్రాఫిక్ సీఐ చందర్‌రాథోడ్, ట్రాఫిక్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

మినుముల విత్తనాల పంపిణీ

మోపాల్: మోపాల్, మంచిప్ప గ్రామాల్లో గల పది మంది రైతులకు మినుము విత్తనాలను ఏవో రవీందర్ మంగళవారం పంపిణీ చేశారు. ఏవో మాట్లాడుతూ.. రైతులు ఆరుతడి పంటల సాగుకు చొరవ చూపాలని సూచించారు.

వర్థంతి సభల పోస్టర్ల ఆవిష్కరణ

నిజామాబాద్‌అర్బన్: ఈనెల 23 నుంచి 30 తేదీ వరకు భగత్ సింగ్, రాజ్‌గురు, సుకుదేవ్‌ల 92వ వర్థంతి సభలను నిర్వహిస్తున్నట్లు పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు రాజేశ్వర్ తెలిపారు. మంగళవారం న్యూఅంబేడ్కర్‌భవన్‌లో వర్థంతి సభల పోస్టర్లు ఆవిష్కరించారు.

పేదలకు వరం సీఎంఆర్ఎఫ్

డిచ్‌పల్లి: ఎంతోమంది పేదలకు సీఎంఆర్ఎఫ్ వరం లాంటిదని ఎమ్మెల్సీ వీ.గంగాధర్‌గౌడ్ అన్నారు. మంగళవారం మిట్టాపల్లి గ్రామానికి చెందిన తేలు ఉషన్నకు రూ.20 వేలు, తేలు ఆశన్నకు రూ.12వేలు చొప్పున చెక్కులను అందజేశారు.

ఖిల్లా రామాలయంలో అదనపు కలెక్టర్ పూజలు

డిచ్‌పల్లి: ప్రసిద్ధి చెందిన డిచ్‌పల్లి ఖిల్లా రామాలయాన్ని మంగళవారం రాత్రి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ సందర్శించారు. వారికి ఆలయ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, సభ్యులు స్వాగతం పలికారు. కుటుంబ సభ్యులతో కలిసి పూజలు నిర్వహించారు.

మహిళ కానిస్టేబుల్‌ను కొట్టిన లెక్చరర్‌పై కేసు

ఖలీల్వాడి: నగరంలోని ఎస్ఆర్ కాలేజీ వద్ద మహిళ కానిస్టేబుల్ను కొట్టిన లెక్చరర్ ఆఫ్రిన్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. ఎస్ఆర్ కాలేజీ వద్ద ఇంటర్ పరీక్షలు జరుగుతున్నాయి. పరీక్ష పూర్తయిన తర్వాత పరీక్ష కేంద్రం గేటు వద్దకు లెక్చరర్ రావడంతో మహిళ కానిస్టేబుల్ అడ్డుకుంది. పరీక్ష కేంద్రం వద్దకు రావద్దని మహిళ కానిస్టేబుల్ చెప్పడంతో ఇరువురి మధ్య వాగ్వివాదం చోటు చేసుకున్నట్లు తెలిసింది. దీంతో మహిళ కానిస్టేబుల్ను లెక్చరర్ ఆఫ్రిన్ చెంపదెబ్బ కొట్టడంతో పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు విచారణ జరిపి ఆఫ్రిన్ పై కేసు నమోదు చేశారు.

పండగలను శాంతియుతంగా జరుపుకోవాలి

ఖలీల్‌వాడి: రంజాన్, హనుమాన్ జయంతి పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని ఏసీపీ కిరణ్ కుమార్ తెలిపారు. మంగళవారం నగరంలోని న్యూ అంబేడ్కర్ భవనంలో వివిధ మతాల పెద్దలతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. సోషల్ మీడియాలో, మత ఘర్షణల ప్రేరేపిత వార్త ఏదైనా వస్తే నమ్మవద్దని తెలిపారు.

రేపు దివ్యాంగ రుణాలకు ఇంటర్వ్యూలు

సిరికొండ: మండల పరిషత్ కార్యాలయంలో దివ్యాంగ అభ్యర్థులకు రాయితీ రుణాల కోసం ఇంటర్వ్యూలను గురువారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో లక్ష్మీప్రసాద్ తెలిపారు. రుణాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఒరిజినల్, జిరాక్సు ప్రతులు మూడు సెట్లతో హాజరు కావాలని కోరారు.

అడవులను పెంచాల్సిన అవసరముంది

నిజామాబాద్ సిటీ: పట్టణ, గ్రామ శివారు ప్రాంతాలలో అడవులను పెంచటం వల్ల మంచి ఆక్సిజన్ లభిస్తుందని తెలంగాణ యూనివర్సిటీ బీఈడీ అధ్యాపకుడు డాక్టర్ మహేందర్ అన్నారు. మంగళవారం అంతర్జాతీయ అటవీ దినోత్సవం సందర్భంగా సారంగపూర్ అర్బన్ పార్కులో అటవీ శాఖ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు.

ప్రకృతి సమతుల్యత కోసం మొక్కలు

సిరికొండ: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ అటవీ దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. సిరికొండ డిప్యూటీ రేంజ్ అధికారి గంగారాం అడవుల పెంపకంపై అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణకు, ప్రకృతి సమతుల్యత కోసం మొక్కలను పెంచాలని సూచించారు.

ధర్పల్లి మండల కేశారం పాఠశాలలో..

ధర్పల్లి: కేశారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రపంచ అటవీ దినోత్సవ వేడుకలను ఫారెస్ట్ అధికారులు విద్యార్థులతో కలిసి మంగళవారం నిర్వహించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు, అధికారులు మొక్కలు నాటారు. అడవులు, పర్యావరణం, వాతావరణ మార్పులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సర్పంచ్ సంగీత భాస్కర్, సెక్షన్ ఆఫీసర్ ఆసిఫోద్దీన్ పాల్గొన్నారు.

ఘనంగా ఉగాది వేడుకలు



సెయింట్ జేవియర్స్ హైస్కూల్లో ఉగాది పచ్చడితో భోజనం పెడుతున్న సిబ్బంది



గన్నారంలో ఎడ్లబండ్లతో ర్యాలీ..



గంజ్‌లో మామిడి కాయలు, ఆకులు కొనుగోలు చేస్తున్న ప్రజలు

అర్బన్, రూరల్ నియోజకవర్గాల పరిధిలోని పలు పాఠశాలల్లో మంగళవారం ఉగాది వేడుకలు నిర్వహించారు. ఉగాది పచ్చడి తయారు చేసి పాఠశాల సిబ్బందికి పెట్టారు. ఉగాది పండుగ ప్రాధాన్యత గురించి ఉపాధ్యాయులు, విద్యార్థులకు వివరించారు. ఉగాది సందర్భంగా మార్కెట్లలో మామిడి కాయలు, వేప పూత, జామాకులకు డిమాండ్ పెరిగింది. వాటిని కొనుగోలు చేసేందుకు జనాలు బారులు తీరారు. ఇందల్వాయి మండలం గన్నారంలో ఉగాది సంబరాలు ఒక రోజు ముందుగా నిర్వహించారు. గ్రామంలో ఎడ్లబండ్లతో ర్యాలీ నిర్వహించారు. – సాక్షినెట్‌వర్క్

కంటి వెలుగు శిబిరాలు ప్రారంభం



మల్కాపూర్‌లో శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ అనూష, సర్పంచ్ హరిచంద్ నాయక్

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం మల్కాపూర్(ఎం) గ్రామంలో మంగళవారం కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ బానోత్ అనూష, సర్పంచ్ హరిచంద్ నాయక్‌లు ప్రారంభించారు. గ్రామంలో వారం రోజులపాటు శిబిరం ఉంటుంది. వైస్ ఎంపీపీ అన్నం సాయిలు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మీసాల మధుకర్‌రావు, ఉపసర్పంచ్ మోతీ, తదితరులు పాల్గొన్నారు.

గుండారంలో..

నిజామాబాద్ రూరల్ మండలం గుండారంలో కంటి వెలుగు శిబిరాన్ని జెడ్పీటీసీ సుమలత, సర్పంచ్ లక్ష్మణ్‌రావుతో కలిసి ప్రారంభించారు. శిబిరం వచ్చే నెల 12 వరకు కొనసాగుతుందని, గ్రామస్తులు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ తెలిపారు. ఎంపీటీసీ అంకాల గంగాధర్, ఉపసర్పంచ్ శంకర్‌రెడ్డి, కార్యదర్శి సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

బ్రాహ్మణ్‌పల్లిలో..

జక్రాన్‌పల్లి: బ్రాహ్మణ్‌పల్లిలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ కుంచాల విమల రాజు ప్రారంభించారు. సర్పంచ్ మాదరి లత దేవరాజ్, ఉపసర్పంచ్ ప్రియా నర్సింహారెడ్డి, వైస్ ఎంపీపీ తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు పోతే రాజు, మాజీ సర్పంచ్ నిట్ శేఖర్ పాల్గొన్నారు.

పాకాలలో..

సిరికొండ: పాకాలలో కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ కీర్తిబాయి ప్రారంభించారు. జిల్లా రైతుబంధు సమితి కన్వీనర్ మంజుల, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రియదర్శిని, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు అండగా 'ధన్‌పాల్' ట్రస్ట్

- ట్రస్టు చైర్మన్ ధన్‌పాల్ సూర్యనారాయణ



హెల్త్‌కార్డులు అందజేస్తున్న ధన్‌పాల్

సుభాష్‌నగర్: ధన్‌పాల్ లక్ష్మీబాయి, విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్టు పేదలకు అండగా ఉంటుందని ట్రస్టు చైర్మన్ ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం నగర బీజేపీ అర్బన్ కార్యాలయంలో ట్రస్టు ఆధ్వర్యంలో రూ.10 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదల కోసం ట్రస్టు ఆధ్వర్యంలో 23 సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో ట్రస్టు ముందంజలో ఉంటుందన్నారు. నిరుపేదల కోసం రూ.10 లక్షల ఇన్సూరెన్స్ స్కీంను ఉచితంగా ఏర్పాటు చేస్తున్నామని, 25 మంది గ్రూప్ సభ్యులతో కలిసి తమ దృష్టికి తీసుకొస్తే ప్రీమియం చెల్లించేందుకు ట్రస్టు సిద్ధంగా ఉందని తెలిపారు. సూరన్న పెళ్లికానుక ద్వారా పుస్తె, మెట్టెలు, భోజన సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఉన్నత చదువుల కోసం 15 మంది విద్యార్థులను ఎంపిక చేసి చదివిస్తున్నామని తెలిపారు. అసెంబ్లీ కన్వీనర్ పంచరెడ్డి లింగం, కార్పొరేటర్లు, నాయకులు సుక్క మధు, వినోద్‌రెడ్డి, ప్రభాకర్, రోషన్, ఆనంద్, పవన్, భాస్కర్‌రెడ్డి, హరీష్‌రెడ్డి, పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	59,100	వెండి (కిలో)	70,500
22 క్యారెట్స్	54,485	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	24	క్యాప్సికం	30	50
బెండకాయ	50	70	గాజరుగడ్డ	15	30
జీరకాయ	50	70	పచ్చిమిర్చి	30	50
దొండకాయ	30	50	దోసకాయ	15	30
జిర్నిసుకాయ	40	60	ఆలుగడ్డ	20	40
కాకరకాయ	40	60	గోబిగడ్డ	10	20
వంకాయ	20	40	గోబిపువ్వు	20	40
పాలకూర	15	30	బీట్‌రూట్	20	40
మెంతికూర	20	40	గోరు చిక్కుడు	50	70
కొత్తిమీర	15	30	చిక్కుడుకాయ	40	60
పుదీనా	20	40			

– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	230
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్–1– బలగం – 1.20, 7.30
సార్ –10.30
స్క్రీన్–2– రంగమార్తాండ – 1.40, 7.40, 10.40
బలగం – 4.40
స్క్రీన్–3– దాస్ కా దమ్కీ – 10.30, 1.30, 7.30, 10.25

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్–1– కబ్జా –12.40, 7.10
తూ జూటీ మై మక్కార్ (హిందీ) – 3.40, 10.10
స్క్రీన్–2 – దాస్ కా దమ్కీ – 1.30, 7.30
బలగం – 4.40, 10.40
స్క్రీన్–3– షాజమ్ ఫ్యూరీ ఆఫ్ ది గాడ్స్ (ఇంగ్లిష్)– 10.45, 4.35, 10.30
స్క్రీన్–4– రంగమార్తాండ – 1.10, 7.25, 10.40
ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయి – 4.25

దేవి	దాస్ కా దమ్కీ
నటరాజ్	కొస్టి (తెలుగు)
లలితామహల్	రంగమార్తాండ
విజయ్	బలగం